## 357 వ అధ్యాయం

## ٣٥٧ - بَابُ النَّهْيِ عَنِ الإِشَارَةِ إِلَى مُسْلِمٍ بِسِلاَحٍ وَنَحْوِهِ سَوَاءٌ كَانَ جَادّاً أَوْ مَازِحاً، وَالنَّهْيِ عَنْ تَعَاطِي السَّيْفِ مَسْلُولاً

## ఉద్దేశ్యపూర్వకంగానైనా, పరాచికానికయినా ఒక ముస్లింకు ఆయుధం చూపించటం నిషిద్ధం. అదే విధంగా నగ్న ఖడ్గం చేబూనటం తగదు

١٧٨٥ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُولِ اللهِ ﷺ قَالَ: «لَا يُشِرْ أَحَدُكُمْ إِلَى أَخِيهِ بِالسِّلَاحِ، فَإِنَّهُ لَا يَدْرِي لَعَلَّ الشَّيْطَانَ يَنْزِعُ فِي يَدِهِ، فَيَقَعَ فِي حُفْرَةٍ مِنَ النَّارِ» مُتَّفَقٌ عَلَيْهِ. وفي رِوَايَةٍ لِمُسْلِمٍ قَالَ: قَالَ أَبُو الْقَاسِمِ ﷺ: «مَنْ أَشَارَ إِلَى أَخِيهِ بِحَدِيدَةٍ، فَإِنَّ الْمَلَائِكَةَ تَلْعَنُهُ حَتَّى يَنْزِعَ، وَإِنْ كَانَ أَخَاهُ لِأَبِيهِ وَأُمِّهِ». قَوْلُهُ ﷺ: «يَنْزِعُ» ضُبِطَ بِالْعَيْنِ الْمُهْمَلَةِ مَعَ كَسْرِ الزَّايِ، وبِالْغَيْنِ الْمُعْجَمَةِ مع فتحها ومعناهما مُتَقَارِبٌ، وَمَعْنَاهُ بالمهملة يَرْمِي، وبالمُعجمةِ أَيْضاً يَرْمِي وَيُفْسِدُ، وَأَصْلُ النَّزْغِ: الطَّعْنُ وَالْفَسَادُ.

1785. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరూ కూడా తన సోదరునివైపు ఆయుధంతో సైగ చేయరాదు. ఎందుకంటే బహుశా షైతాన్ దాన్ని ప్రయోగింపజేస్తే అతను అగ్నిగుండంలో పడిపోయే ప్రమాదముంది. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనం ప్రకారం అబుల్ ఖాసిమ్ (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే తమ సోదరుని వైపు పదునైన వస్తువుతో సైగ చేసి చూపించారో, దైవదూతలు వారిని శపిస్తూ ఉంటారు.

(సహీహ్ బుఖారీలోని ఫితన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

అరబీలో 'సిలాహ్' అని ఉంది. యుద్ధాల్లో శత్రువును వధించటానికి, ఆత్మరక్షణ కోసం ఉపయోగించేవాటిని సిలాహ్‌గా వ్యవహరిస్తారు. ఉదా: కత్తులు, కటార్లు, తుపాకులు, పిస్తోళ్లు, ఫిరంగులు మొదలగునవి. హదీసులో 'హదీదహ్' అనే మరో పదం ప్రయోగించబడింది. అంటే 'పదునైనది' అని అర్థం. మొత్తానికి ఈ హదీసు భావం ఏమిటంటే ఇటువంటి ఆయుధాలను నిర్లక్ష్యంగా ఉపయోగించటం, ముస్లింలనుగాని లేక వేరితరుల్ని గాని అకారణంగా వాటితో బెదిరించటం నిషిద్ధం. ఆఖరికి పరాచికానికయినా వాటిని ఇతరుల మీదకు గురిపెట్టరాదు. దానివల్ల ఎప్పుడూ ప్రమాదం పొంచి ఉంటుంది. పొరబాటున అయినా ఆ ఆయుధాలకు పనిబడితే దానివల్ల ఎంతో నష్టం జరుగుతుంది. ప్రజలు ఇటువంటి విషయాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

١٧٨٦ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ يُتَعَاطَى السَّيْفُ مَسْلُولاً. رَوَاهُ أَبُو دَاوُد، والترمذي وقال: حديثٌ حَسَنٌ.

1786. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: నగ్న ఖడ్గాన్ని పట్టుకొని ఉండటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు.

(అబూదావూద్, తిర్మిజీ-హసన్)

*(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని ఫితన్ అధ్యాయాలు)*